# కొత్త రచయితలు

రేవతి అని మా సిస్టర్ ఫ్రెండ్. ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్నది. మా సిస్టర్‌తో పాటు మా యింటికి వచ్చేది. నాతో ఫ్రెండ్లీగా మాట్లాడేది గాదు. నేను ఎదురు పడగానే తప్పించుకొని తిరిగేది. షి ఈజ్ వెరీ మూడీ గర్ల్. అంతా సిస్టమేటిక్‌గా వుండేది ఆ అమ్మాయి పద్ధతి. ఏప్రియల్‌లో ఎగ్జామ్స్ కనుక చదువుకోవడానికి మా యింటికి వచ్చేది. ఈ లోపు ఏప్రియల్ వచ్చేసింది.

ఏప్రియల్ 1

ఆ రోజు ఫూల్స్ డేగా పిలువబడుతుంది. ఎప్పటి లాగానే మా కాలేజిలో ఫ్రెండ్స్‌తో బాగా ఎంజాయ్ చేసి మధ్యాహ్నం యింటికి వచ్చాను. మా సిస్టర్‌ని మీల్స్ ఎరేంజ్ చేయమని చెప్పి నేను డ్రాయింగ్ రూమ్‌లో కూర్చున్నాను. ఇంగ్లీషు మేగజైన్ తీసుకొని చదువుతుండగా "లంచ్ రెడీ ఇంక రావచ్చు" అన్న అపరిచితమైన సుమధురమైన గొంతు వినబడడంతో వెనక్కి తిరిగి చూశాను. ఎదురుగా రేవతి. నాకు కాసేపు మాట రాలేదు. ఎందుకంటే అసలు పరిచయం లేని వ్యక్తి వున్నట్టుండి అలా పిలిస్తే ఎలా వుంటుంది...? అలా ఉంది నా పరిస్థితి. ఆశ్చర్యం నుండి తేరుకోని "సింధు లేదా" అని అన్నాను. "ఉంది మీ సిస్టరే ఎరేంజ్ చేసింది. చల్లారిపోతుందని నన్ను పిలవమంది" నిదానంగా చెప్పింది. నా వెనకాలే కిచెన్ వరకు వచ్చింది. తీరా వంట గదిలో అడుగు పెడ్తే అక్కడ ఏమీ లేదు. ప్లేటులో భోజనం లేదు. అంతా ఖాళీగా వుంది. డైనింగ్ టేబుల్ నన్ను వెక్కిరిస్తున్నట్టుగా వుంది. "ఏప్రిల్ ఫూల్" అన్న రేవతి గొంతు విన్న నేను వెనక్కి తిరిగి చూసాను. వడి వడిగా స్లిప్పర్స్ వేసుకొని వెళ్ళిపోతూ కనిపించింది రేవతి.

నా జీవితంలో ఒక ఆడపిల్ల నన్ను ఫూల్ చేయడం అదే మొదటిసారి. నన్ను ఫూల్ చేసిన అమ్మాయిని మళ్ళీ ఫూల్ చేయకపోతే అది ప్రెస్టేజ్ క్వొశ్చన్ అవుతుంది మరి. అప్పుడే నా ఆలోచనను అమలులో పెట్టాను.

ఆ సాయంత్రం రేవతి మా యింటికి వచ్చింది. డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుంది. "హలో" అన్నాను. చక్కటి నవ్వు ప్రదర్శిస్తూ తల ఎత్తి నవ్వుతూ విష్ చేసింది. "మా సిస్టర్ యిప్పుడే బయటికి వెళ్ళింది. అంతవరకు ఏదైనా బుక్ చదువుతూంటారా" చాలా మర్యాదగా అన్నాను నేను. "సరే యివ్వండి" అంది రేవతి. "ఏ బుక్స్ కావాలి?" అని అడిగాను. "నాకు ఫిజిక్స్, కెమిస్ట్రీ నోట్సు యివ్వండి" అంది. ఆమె అడిగిన నోట్ బుక్స్ యిచ్చి గార్డెన్‌లోకి వెళ్ళి దూరంగా కూర్చుని ఆమెనే గమనిస్తున్నాను.

ఫిజిక్స్ నోట్సు తెరచిన ఆమె ముఖం ఆశ్చర్యంతో విప్పారింది. కాని అంతలోనే చిరుకోపం. ఫిజిక్స్ నోట్సు పడేసి కెమిస్ట్రీ నోట్సు తీసింది. మళ్ళీ అదే విధమయిన భావాలు ఆమె ముఖంలో గోచరించాయి. వెంటనే ఆమె ఆ రెండు నోట్సులు తీసుకొచ్చి విసురుగా "యూ..." అంటూ నా మీదకు రాబోయింది. నేను వెంటనే తప్పించుకొని "యస్" అన్నాను.

"ఇది చెల్లదు" అనేసింది రేవతి.

"ఏది చెల్లదు?" అన్నాన్నేను.

వెంటనే రెండు పుస్తకాలు తీసుకొచ్చి నా చేతికి యిచ్చింది. ఆ రెండు పుస్తకాలు ఒకసారి పరిశీలించి "ఇది ససేమిరా చెల్లుతుంది" అన్నాను.

ఇంతకీ అందులో ఏముందంటే...? అంతా సింపుల్. ఆమె నన్ను ఫూల్ చేసింది. నేనూ అలాగే తనని ఫూల్ చేయాలనే ఉద్దేశ్యంతో ఫిజిక్స్ పుస్తకం అట్ట తీసి కెమిస్ట్రీ పుస్తకానికి, కెమిస్ట్రీ అట్ట తీసి ఫిజిక్స్ బుక్‌కి ముందే వేసి రెడీ చేశాను. అంటే అట్టల మార్పు. నేననుకొన్నట్లే రేవతి పొరబడింది. పైగా ఆ మార్పు చేసి ఊరుకోకుండా ఆమె నుద్దేశించి రెండు టైప్ చేసిన స్లిప్స్ పెట్టాను. అందులో ఏముందంటే...?

డియర్ రేవతి!

యూ ఆర్ ఏస్ఏప్రిల్ ఫూల్. ఎస్. ఏప్రిల్ ఫూల్

యువర్స్ ఫ్రెండ్లీ

చైతన్య

నోట్సు యిచ్చిన రేవతి వెళ్ళిపోతూ చెప్పింది నాకు.

"అదే విధంగా ఒక్కసారి ఆస్లిప్స్ వెనక ఏముందో చూడు" అంది. ఆమె వెళ్ళిన తరువాత స్లిప్స్ వెనకాల చూసాను.

## నేటి నించి రేపటికి...

సాదృశ్య గగనతలాన్ని ఆనంద సముద్రపు అల
ఉవ్వెత్తున తాకుతోంది.
నిన్నటి - నిశీధి నీడయితే
నేడొక - గడిచిన విషాదమౌతుంది.
రేపటికి - ఇదంతా గణించిన డైరీ పేజీల
ఉదంతమే కదా!
నమస్త హృదయాల్లో
నిద్ర పట్టనీయని ఈ అర్ధరాత్రి
'హేపీ న్యూ ఇయర్' అరుపులు —
నిక్కి టాక్ స్టీరియో ఫోనిక్ ఎకోలై
ప్రతిధ్వనిస్తున్నాయ్!
అక్కడక్కడ బాలూ ఉషారు పాట
'మంచు పల్లకీ' మోస్తూ వుంది - మౌనంగా.
కొన్ని రెస్టారెంట్లలో చీర్సు గ్లాసుల చప్పుళ్లూ,
నిజెన్ నిక్సట్‌సైన్ సంబాళ్లూ —
ఇంకా ఆగిపోలేదు.
నరనరాల్లో ఇంజెక్ట్ ఐన
నార్కొటిక్ - యువత చేత వెస్టన్ మ్యూజిక్‌కి
బ్రేక్ డాన్స్ చేయిస్తూ వుంది.
తూలుతున్న శరీరాల్లో
కాలుతున్న కోరికల సెగల్లతో కొన్న మల్లెపూల
కోసం రోడ్డున పడ్డవాళ్లు
పొత్తుగా చీకటి లోయలోకి జారిపోతున్నారు.
ప్రతీయేడూ ఇదేతంతు.
ముమ్ముందు మరో యువతరానిదీ వంతు!
ఏమైనా ఆ చీకటి బావిసలకు
వెలుగు లేదు.
నేటి నించి రేపటికి నయనిద్దామనే
సాంద్రకాంక్ష లేనేలేదు!!

—కొత్తపల్లి శేషు

డియర్ చైతన్య

ఏప్రిల్ ఫూల్. ఎస్ అయామ్ ఏప్రిల్ ఫూల్. మెనీ మెనీ థాంక్సు ఫర్ యువర్ కాంప్లిమెంట్స్.

యువర్స్ ఫ్రెండ్లీ

—రేవతి

ఈ సంఘటన జరిగిన తరువాత ఆమె చాలా సార్లు మాయింటికి వచ్చింది. ఫ్రెండ్లీగా మాట్లాడేది. మేమిద్దరం మరింత క్లోజ్ అయ్యాం. అప్పుడప్పుడు నాకు అనిపించేది ఈమె ఒకప్పటి మూడీ రేవతి అనా అని.

● ●



● ●

రచయిత చిరునామా:
జి. మునీశ్వరరావు
బి.ఎ., డి.సి.,
వల్లజర్ల (మండలం పోస్ట్)
పశ్చిమ గోదావరి జిల్లా
534 112

● ●